విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 18, జనవరి 2025 — 8 పేజీలు

పెండింగ్ ప్రాజెక్టులపై స్పష్టత ఇవ్వాలి

తెలుగుగంగ పంట కాలువల కోసం నిధులు కేటాయించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర డిమాండ్

విశాలాంధ్ర - బద్వేలు : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బద్వేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శులు సమావేశం పివి రమణ అధ్యక్షతన శుక్రవారం జేవిభవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యానికి కారణమైన పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రేపటి రోజున మైదుకూరు పర్యటకు వస్తున్న తరుణంలో తెలుగు గంగప్రాజెక్టులో అంతర్భాగమైన బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి కుడి ఎడమ కాలవలు పూర్తిచేసి పంట కాలువల కోసం ఎదురు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కడప జిల్లా అభివృద్ధి కోసం పాటుపడాలని ప్రధానంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న తెలుగంగ ప్రాజెక్టులో భాగంగా బ్రహ్మ సాగర్ రిజర్వాయర్కు పంట కాలువలేకపోవడంతో ఒక ఎకరానికి నీళ్లు ఉండడం లేదని వాటి ని పూర్తిచేస్తే మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల్లో ఉన్న 1,70,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కల సాకారం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రాజోలి బండ ఆనకట్ట, కేసి కెనాల్ ఆధునికరణ చేసి ఈ ప్రాంత రైతులకు ఉపయోగ పడాలని కోరారు. పాలకులు మారుతున్న ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం కావడం లేదని కనీసం ఈ కూటమి ప్రభుత్వములోనైనా సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిపిఐ పార్టీ బృందంతో కలవడానికి సిద్ధంగా ఉంటే జిల్లా సమగ్ర అభివృద్ధి పైన నివేదిక సమర్పిస్తామని తెలిపారు. గతంలో జగన్ ప్రభుత్వంలో కడప జిల్లా వెనుకబడిపోయి కేవలం వైసీపీ అనుయాయులకు మాత్రమే -2లో

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - మైదుకూరు : స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరులో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పర్యటనా ఏర్పాట్లను పరిశీలించారు.మైదుకూరు కోర్టు సముదాయం సమీపంలోని హెలిప్యాడ్, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగే. ఫంక్షన్ హాలు, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్లో భాగంగా స్వచ్ఛ మైదుకూ రులో పారిశుధ్యంపై ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు, నేషనల్ గ్రీన్ కార్ప్స్తో ర్యాలీ నిర్వహించె రాయల్ కూడలి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ముఖ్యమంత్రి సభ, గ్యాలరీ, స్టాళ్లు ఏర్పటు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారు లకు పలు సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తెదేపా రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్యమంత్రి పర్యటనల కో ఆర్డినేటర్ -2లో

సీఎం సహాయ నిధి పేదలకు వరం : భూపేష్‌రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదా రులకు అందజేశారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని బిర్రు సుధాకర్ లబ్ధిదారు లకు రూ.4 లక్షల చెక్కులను అందించామన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలకు చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాంటివారి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అమలు చేస్తున్నారని దీనివలన అర్హులైన ప్రతి ఒక్కరికి ఎంతో ఖరీదైన వైద్యం అయినా సరే అందించి వారి ప్రాణాల ను నిలబెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోవింద్,చిన్న, నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈ నెల 18న శనివారం స్వచ్ఛ ఆంధ్ర వచ్చే దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒంటిమిట్ట ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్ ఆ ప్రకటనలు తెలిపారు మండలంలోని అన్ని పంచాయతీలకు నోడల్ అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా వీధులను శుభ్రం చేసే కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఒంటిమిట్ట చెరువుకు జల హారతి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు విడుదల చేయడంపై శుక్రవారం ఒంటిమిట్ట చెరువు సాగునీటి సంఘం వైస్ చైర్మన్ కట్ట యాదయ్య తాసిల్దార్ రవణమ్మ జలహారతి ఇచ్చారు ఈ సందర్భంగా కట్ట యానాదయ్య మాట్లాడుతూ సోమశిల వెనుక జలాలనుండి మీరువిడుదల చేయడం హర్షనీయమన్నారు శ్రీరామ ఎత్తిపోతల పథకం పైపులైను తరచు పగిలిపోవడంతో చెరువుకు నీరు నింపడంలో జాప్యం జరుగుతుందన్నారు చెరువుకునీరు నిండితే సాగునీటికి తాగునీటికి ఇబ్బంది ఉండదు అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు చెరువు నీరు విడుదల చేయడంపై అభినందనలు తెలిపారు.

అర్బన్ రైతు సేవాకేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - బద్వేల్ : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం బద్వేల్ అర్బన్ రైతు సేవా కేంద్రం ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పలు రకాల రిజిస్టరు లను పరిశీలించడం జరిగింది.ఈ పంట ప్రగతి, రైతుల ఈ కెవైసీ పై సమీక్షించడం జరిగింది. పీఎంకిసాన్ సంబంధిత అంశాలపై సమీక్షించడం రబీ లో సాగు చేస్తున్న పంటల సాగు వివరాలు, సాధారణ విస్తీర్ణం, వాస్తవిక సాగు, తదుపరి సాగు అవకాశం ఉన్న విస్తీర్ణం వంటి వివరాలు సేకరించి రికార్డ్స్ పక్కగా నిర్వహించాలని రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకురాలు పి.బిందు రాణికి సుచించడం జరిగింది.ఈ పంట ప్రక్రియను సజావుగా, త్వరిత గతిని పూర్తి చేయాలి అని సూచించడం డివిజన్ కార్యాలయంలో బద్వేల్,గోపవరం,సిద్దవటం అట్లూరు మండలాల రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు మండల వ్యవసాయ అధికారులతో రబీ లో నిర్వహించే గ్యాప్ పొలం బడి, ఇన్డి గ్యాప్ సర్టిఫికేషన్ ప్రక్రియపై చర్చించి అవగాహన కల్పిం చారు. వారం వారం ఉత్తమ యాజమాన్య పద్ధతులు పై పొలం బడి నిర్వహించి సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించి రైతులకు ఉత్తమ యాజ మాన్య పద్ధతులు పై ధ్రువీక రణ పత్రాలు ఇవ్వాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించాలి అని తెలిపారు. ఏకశిల ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఒంటిమిట్ట కార్య నిర్వహణ అధికారిణి శ్రీమతి కట్టా మౌనిక గారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహకారంతో ఈ పొలంబడి నిర్వచించడం జరుగుతోంది. 20 మంది ఆదర్శ, ఆసక్తి కలిగిన రైతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను పూర్తి చేయడం జరిగింది. ఏపీ రాష్ట్ర ఆర్గానిక్ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ,గుంటూరు వారు ఈ ఇన్డి గ్యాప్ సర్టిఫికేషన్ స్కోప్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారులకు రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులకు దిశా నిర్దేశం చేశారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర- గాలివీడు: క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని అరవీడు గ్రామ పంచాయతీలోని ఎల్లంపల్లిలో నిర్వహించిన వైపిఎల్ - 8 క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యువకుడు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు.అనంతరం విజయం సాధించిన జట్టుకు మొదటి బహు మతిగా రూ. 21000 ఎంఏసీఈ ఇన్ఫ్రా స్ట్రక్చర్ వారు, ద్వితీయ బహుమతి మండల కేంద్రంలోని రవిచంద్ర సీనియర్ సెకండరీ స్కూల్, గౌతమ్ స్కూల్ వారి ఆధ్వర్యంలో రూ.11000, తృతీయ బహుమతి శ్రీ వెంకటేశ్వర గ్రానైట్స్ శ్రీనివాసులు రూ .7500 అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజశేఖర్, క్రీడాకారు లు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాబ్ కేలండర్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలి

ఖాళీ ఉద్యోగాలన్నీ భర్తీ చేయాల్సిందే- ఫిబ్రవరి 6న చలో శ్రీకాకుళం ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు శ్రీకాకుళం లో ఫిబ్రవరి 6 నుండి 9 వరకు జరుగుతున్నాయని ఫిబ్రవరి 6న యువత నిరుద్యోగులతో భారీ బహిరంగ సభకు యువ త తరలిరావాలని అఖిల భారతీయ యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.దస్తగిరి, వి.గంగా సురేష్‌లు కోరారు. శుక్రవారం రారా గ్రంథాలయంలో మహాసభలకు సంబంధించిన గోడ పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 6న భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని సభకు రాష్ట్రం నలుమూలల నుంచి యువత నిరుద్యోగులు తరలిరావాలని వారు కోరారు కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలు కావస్తున్న ఖాళీ ఉద్యోగాల గురించి ఇప్పటివరకు ఒక్క ప్రకటన కూడా చేయలేదన్నారు ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఉంటుందని చెప్పి ఇప్పటివరకు ఏ ఏ శాఖలలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు అన్న విషయం ప్రకటించకుండా జాబ్ క్యాలెండర్ ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తుం దన్నారు. తొలి సంతకం ఉపాధ్యా య నియా మకాల కు సంబంధించి డీఎస్సీ పై పెట్టిన ప్పటికీ ఇంకా కార్య రూపం దాల్చలేద న్నారు. తక్షణమే ఖాళీ ఉద్యో గాల భడితే కోసం జాబ్ కేలండర్ ఇవ్వా లని డిమాండ్ చేశా రు. రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్గా చేసి అన్ని ప్రాంతాల వారికి అమరావతిలో ఉద్యోగాలు సమాన అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధి కోసం స్వయం ఉపాధి కోసం యువతకు కల్పించిన హక్కులు కోసం ఏఐవైఎఫ్ పోరాటం చేస్తుందని వారు తెలిపారు ఫిబ్రవరి 6 నుండి 9 వరకు శ్రీకాకుళం నగరంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు నిర్వహిస్తున్నా మని ఫిబ్రవరి 6న జరిగే యువత నిరుద్యోగులతో భారీ ప్రదర్శన బహిరంగ సభ యువత నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు నాగార్జున, శివ, చంద్ర, అరుణ్ పాల్గొన్నారు

..స్పష్టత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి) ఉపయోగ పడిందని కనీసం ఈ ప్రభుత్వము అయినా కూడా పేదలకు కార్మికులకు రైతుల కు అండగా దండగ ఉండాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడు గు మస్తాన్, కార్యవర్గ సభ్యులు పి బాలు, పడిగ వెంకటరమణ, పి.వి రమణ, విజయ మ్మ కేశవ ఫిరోజ్ మండల కార్యదర్శులు ప్రసాదు, సునీల్, ప్రభాకర్ పాల్గొన్నారు.

..పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)పెండర్తి వెంకటేష్ మాజీ శాసనసభ్యులు, ఏఎస్పీ కె. ప్రకాష్ బాబు, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, బద్వేలు, జమ్మలమడుగు ఆర్డీవోలు చంద్ర మోహన్, సాయిశ్రీ, కేఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

19 న 'ప్రజాకవి' వేమన జయంతి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని సి.పి.బ్రౌన్ భా షా పరిశోధన కేంద్రంలో 'ప్రజాకవి' వేమన జయంతిని ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాల యం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి, సభాధ్యక్షులుగా యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, విశిష్ట అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ప్రధానవక్తగా 'శతావధాని' ఆముదాల మురళి (తిరుపతి) పాల్గొంటారని, ప్రముఖ రంగస్థల నటుడు ఎస్.నాగముని (మధుబాబు) వేమన పద్య పఠనం చేయనున్నట్లు తెలిపారు.

నిజమైన భూసంస్కరణ వాది జ్యోతిబాసు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : దేశంలో భూసంస్కరణలు అమలు చేసిన నిజమైన నాయకుడు కామ్రేడ్ జ్యోతిబాసు గారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ కొనియాడారు. బ్రహ్మంగారి మఠం లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ నందు నేడు జ్యోతిబసు 15వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ...పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలో జ్యోతి బసు ముఖ్య మంత్రి గా ఆయన నాయకత్వంలో 25లక్షల ఎకరాలు పేదలకు పంచారని 25లక్షల ఎకరాలు కౌలుదారులకు మంజూరు చేశా రని వారు కొనియాడారు. బెంగాల్ నందు వరుసగా 5 దపాలు అధికారంలోకి రావటంతో జ్యోతిబసు గారి పాత్ర అమోఘ మయినదని వారన్నారు. ప్రధానమంత్రి పదవిని అధిరోహించవలసి వచ్చిన పార్టీ నిర్ణయానికి కట్టుబడి పదవిని వదులుకు న్నాడని కమ్యూనిస్టులకు పార్టీ నిర్ణయమేతప్ప వ్యక్తిగత నిర్ణయాలు ఉండవని పార్టీ నిర్ణయ మే శిరోధార్యం అని ఆచరణలో చూపిన గొప్ప వ్యక్తిని 5,దపాలు ముఖ్యమంత్రి గా ఉన్న అవినీతి మచ్చలేకుండా ఆదర్శ వంతనేతగా జీవించాడని ఆయన బాటలో నేటి యువత నడవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి గురయ్య, బైరె ప్రసాద్, ఎర్రంపల్లి అజయ్ కార్యకర్తలు భాస్కర్, శీను, ఆంజనేయులు, చిన్నప్ప, రమేష్, అరవింద్, దేవ, ప్రదీప్ లు పాల్గొన్నారు.

12వ వేతన కమిషన్ నియమించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వ ఉద్యోగులకు 12వ వేతన కమిషన్ ను నియమించాలని ఎస్టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 వ పే కమిషన్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నందున రాష్ట్ర ప్రభుత్వం కూడా 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పి ఆర్ సి 2002 జూలై ఒకటో తేదీతో ముగిసి 19 నెలలు అయినప్పటికీ, ఇంతవరకు 12వ కమిషన్ ఏర్పాటుకు చేయకపోవడం సరైన విధానం కాదన్నారు. ఎస్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసు లు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సిపిఎస్ బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.

మామిడి రైతులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర- సుండుపల్లి: మండలంలోని మామిడి రైతులకు శనివారం శిక్షణా తరగతులు శాస్త్రవేత్తలతోనిర్వహించనున్నట్లు మండల ఉద్యానవన అధికారిణి వనిత తెలిపారు. మామిడి రైతులు మామిడిలో పూత, పింద, సమయంలో తీసుకోవలసిన చర్యల పైన రైతులకు శిక్షణ కార్యక్రమం సుండుపల్లి మండలం నందు ఈడిగపల్లి సమీపంలోని మామిడి తోటలో శనివారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండలంలోని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి టౌన్లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణంలో ఘనంగా 554వ శ్రీకృష్ణదేవ రాయల జయంతి వేడుకలు నవ్యాంధ్ర కాపు బలిజసంఘం ఆధ్వర్యంలో జరిగాయి. సంఘం గౌరవాధ్యక్షులు కడియాల వెంకట ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు సుపరిపాలన అందించడమే కాకుండా, ఈయన పాలనలో రత్నాలను రాశులుగా పోసి అమ్మేవారిని కొనియాడారు. మంచి కవిగా, రచయితగాను, కళాకారుడు గాను, బహుముఖ ప్రజ్ఞాశాలి గాను శ్రీ వెంకటేశ్వర స్వామి వీరభక్తుడు గాను, వెంకటేశ్వర స్వామికి కానుకలు సమర్పించడంలోనూ తిరుమల గుడి అభివృద్ధికి ఎంతో దోహద పడ్డారన్నారు. ఈయన ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో ఇక దేవాలయాలు నిర్మించి అభివృద్ధి చేయడమే కాకుండా, పేద ప్రజల కోసం అనేక చెరువులు, బావులు తవ్వించి పేదల దాహార్తిని తీర్చారు. అంతేకాకుండా బలిజల అభివృద్ధిలోను ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర కాపు బలిజ సంఘం కోశాధికారి యనమల విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీకాంత్, గంట వెంకట కృష్ణయ్య, మిగతా నవ్యాంధ్ర కాపు బలిజ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోటి సభ్యత్వాల మార్క్ దాటి రికార్డ్ సృష్టించిన టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం స్థానిక అక్కాయపల్లి లో గల తన సొంత పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వాలు కోటి ల్యాండ్ మార్క్ దాటిన సందర్భంగా టీడీపీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు జిలానీ భాషా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ తో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా వికాస్ హరి కృష్ణ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి 6 నెలలలోనే అధికారం లోకి వచ్చి చరిత్ర సృష్టించారని.నేడు నారా లోకేష్ సారథ్యం లో కేవలం 75 రోజులలో కోటి కి పైగ సభ్యత్వాలు చేసి మరో చరిత్ర సృష్టించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మీద నమ్మకం ఉంచి కోటి సభ్యత్వాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.నారా లోకేష్ నాయకత్వం మీద ప్రజల్లో ఉన్న విశ్వాసం కు సభ్యత్వ నమోదు కోటి దాటడం నిదర్శనం అని తెలిపారు.సభ్యత్వం ద్వారా వచ్చే 10,000 రూపాయలు మట్టి ఖర్చులు,ప్రమాద భీమా 2 లక్షల నుండి 5 లక్షల కు పెంచిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 22 డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసులు టీడీపీ నాయకులు అనిల్ ,ఉదయ్ ,విశ్వనాథ్, లోకేష్,రాఘవ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల అధ్యాపకుల కోసం ఇన్నోవేటివ్ టీచింగ్ మెథడాలజీ అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ డి. విష్ణువర్ధన్ ప్రిన్సిపల్, జేఎన్టీయూ కళాశాల పులివెందుల హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ వర్క్ కల్చర్ తప్పనిసరిగా పాటిస్తే క్వాలిటీ ఎడ్యుకేషన్ను విద్యార్థులకు అందించవచ్చని అభిప్రాయపడ్డారు. అందుకుగాను అధ్యాపకులు పనిచేసే తత్వాన్ని, వృత్తిపట్ల నిబద్ధత, అంకితభావం సెల్ఫ్ డిసిప్లేన్, టైం మేనేజ్మెంట్, విజన్, సేవా తత్వం కలిగి ఉండాలని సూచించారు. ఎంప్లాయిమెంట్ స్కిల్స్ ను విద్యార్థులలో పెంపొందించి త్వరగా ఉద్యోగాలు పొందే విధంగా శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఇన్నోవేషన్స్ మరియు వ్యవస్థాపకత అభివృద్ధి సెంటర్ ద్వారా విద్యార్థులకు నవ కల్పనలు స్టార్ట్- అప్స్ రూపొందించే విధంగా సంసిద్ధత చేయాలని తెలియజేశారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 2001వ సంవత్సరమున స్థాపించిన ఇంజనీరింగ్ కళాశాల అంచలంచలుగా ఎదిగి కార్పొరేట్ తరహాలో విద్యాబోధన సౌకర్యాలను కలిగి నాక్ బి ప్లస్ గ్రేడ్ ను సాధించి అటానమస్ హోదా త్వరలోనే అందుకోనున్నామని అభిప్రాయపడ్డారు. ప్రతి అధ్యాపకుడు ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను విపులంగా అర్థమవుతాయని, ప్రొజెక్టర్ ద్వారా విద్యా బోధన చేయడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న పాఠ్యాంశాలను నవీకరించుకొని వెబ్నార్, సెమినార్ మరియు వర్క్ షాప్ కార్యక్రమాలకు విద్యార్థులను సంసిద్ధత చేసి శాస్త్ర సాంకేతిక అంశాలను వారిలో మెరుగుపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణువర్ధన్ ని కళాశాల యజమాన్యం ఘనంగా సన్మానించి మెమొంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప జిల్లాలోని ప్రజలందరూ సుఖ సంతోషా లతో జీవించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అలంకాన్ పల్లి లక్ష్మీరెడ్డి అన్నారు. కడప జిల్లా లో కుల మతాలకు అతీతంగా జీవిస్తారని కడప జిల్లా ప్రజలు సుఖ సంతోషాల తో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థన చేశారు కడప నగర రవీందర్ నగర్ నందు ఉన్న సయ్యద్ షాగౌస్ శర్వద్ ఖాద్రి సాహెబ్ ఊరుసు ఉత్సవాలు భాగంగా దర్గా లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు అనంతరం పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ భాష ఖాదీ నీ ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి పర్వీన్. మహమ్మద్. పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిని విజయవంతం చేయండి

విశాలాంధ్ర -సుండుపల్లె: శనివారం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పాలాభిషేకం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.జనసేన నాయకులు.బి.జె.పి నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కల్లే.రెడ్డప్ప తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి : కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని అన్ని ప్రాంతాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి అధికారులను ఆదేశించారు శుక్రవారం తన పరిశీలనలో కోటిరెడ్డి జంక్షన్, నాగరాజుపేట, కాగితాలపెంట, జిల్లా పరిషత్ అన్న క్యాంటీన్ పరిసర ప్రాంతాలను శానిటేషన్ అధికారులతో కలిసి సందర్శించారు.కోటిరెడ్డి జంక్షన్ మెయిన్ రోడ్ లో స్వీపింగ్ చేస్తోన్న వర్కర్లతో మాట్లాడి తెల్లవారుజామున ముందుగా ఈ పనులు చేపట్టాలని సూచించారు.నారాయణ కాలేజ్ వరకు మెయిన్ రోడ్డును పరిశీలించి, శానిటేషన్ సిబ్బందికి ప్రతిరోజూ తెల్లవారుజామున స్వీపింగ్ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్లపై కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి-పొడి చెత్త వేరు చేసే విధానాన్ని చురుకుగా అమలు చేయాలని ఆదేశించారు. క్లాప్ ఆటో వ్యవస్థను పరిశీలించి, ప్రతిరోజూ డోర్ టు డోర్ చెత్త సేకరణ నిరంతరం కొనసాగించాలన్నారు. రోడ్లపై చెత్త కనిపించడంతో, వెంటనే శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. రోడ్డు ఎన్క్రోచ్మెంట్కు సంబంధించిన వివరాలను టౌన్ ప్లానింగ్ విభాగం సమర్పించాలని కోరారు. జిల్లా పరిషత్ అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడి, అల్పాహారం సమయానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.క్యాంటీన్లోని టాయిలెట్ల మరమ్మత్తుల అవసరంపై ఇంజినీరింగ్ శాఖకు తక్షణ చర్యలు చేపట్టమని సూచించారు.భోజన ఏర్పాట్లు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా సమయానికి అందుబాటులో ఉంచాలని క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు.

దోమకాటుతో విషజ్వరాలు సోకుతాయి

విశాలాంధ్ర- సిద్ధవటం : డ్రై డే ఫ్రైడే, సందర్భంగా దోమల పెరుగుదలను అరికట్టడానికి వైద్య సిబ్బంది సలహాలు సూచనలు అందించారు దోమ కుట్టడం వల్ల వచ్చే విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని, మాధవరం 1,2,3, వార్డు గ్రామంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే సందర్భంగా దోమల వ్యాప్తిని, అరికట్టుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హౌస్ టు హౌస్ సర్వే చేసి గృహనిర్వాహకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ వ్యాధి కారకమైన దోమ కుడితే విష జ్వరాలు సోకుతాయని దోమల నియంత్రణకు మనమందరము ఒక బాధ్యతగా తీసుకొని విష జ్వరాలు రాకుండా మీ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూడాలని మురికి నీరు నిల్వలో వారానికి ఒకసారి కిరోసిన్ ఆయిల్, ఇంజన్ ఆయిల్, చల్లడం వలన దోమల పుట్టక పూర్తిగా అంతమవుతుందని దోమలు కుట్టడం వల్ల మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, వంటి విష జ్వరాలు సోకుతాయని రాత్రి వేళలో నిద్రించేటప్పుడు ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని కిటికీలు, తలుపులు తెరచి ఉండకుండా జాగ్రత్త వహించాలని మీ గృహాల్లో పూల మొక్కల్లో నీరు నిలువ లేకుండా చూడాలని దానివల్ల దోమ ఉత్పత్తి చెందుతుందని ఒళ్ళు నొప్పులు, జ్వరము, కళ్ళు తిరగడం వంటి లక్షణాలు ఉన్నవారు ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు వెళ్ళవద్దని ఎంబీబీఎస్ డాక్టర్ వద్ద వైద్యం తీసుకొని చికిత్సలు చేయించుకోవాలని సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమణయ్య, పీహెచ్ఎన్, కాంతామణి, ఎం పి హెచ్ సి, యానాదయ్య ఆరోగ్య కార్యకర్త, యశోద, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని భాకరాపేట

గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని గురువారం 108 వాహనంలో కడప రిమ్స్ తరలించారు. స్థానిక ఏఎస్ఐ సుబ్బరామచంద్ర చెప్పిన వివరాల మేరకు భాకరాపేట గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి అనారో గ్యాలతో ఉన్న విషయాన్ని గమనించి108 వాహనంలో వైద్య పరీక్షలకు తరలించామని వైద్యం తీసుకుంటూ గురువారం రాత్రి 8:30 మరణించినట్లు రిమ్స్ వైద్యులు తెలిపారని అతని మార్చురీ నందు ఉంచామని మరణిం చిన వ్యక్తి బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే కడప రిమ్స్ రావాలని ఏఎస్ఐ సుబ్బరామచంద్ర తెలిపారు.

శీతల గంగమ్మ అమ్మవారికి ఘనంగా పూజలు

విశాలాంధ్ర- సిద్ధవటం : శీతల గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా జరిగాయి. మండలంలోని, మాధవరం గ్రామం, పార్వతీపురంలో వెలసిన శీతల గంగమ్మ అమ్మవారికి శుక్రవారం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరించి కుంకుమార్చన అభిషేకాలు ఘనంగా చేశారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



గణతంత్ర దినోత్సవాన్ని..

ఘనంగా నిర్వహించాలి

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ఈ నెల 18న జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నందలి తన చాంబర్లో జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నిర్వ హణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించాలని అధి కారులను ఆదేశించారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్ర మాలను అన్ని శాఖలు సమన్వయంగా నిర్వ హించాలని అధికారులకు సూచించారు. 18న శనివా రం పరిసరాల పరిశుభ్రత పై ప్రజలను భాగ స్వాములను చేస్తూ మానవహారాలు, ర్యాలీ తదితర అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. ఎంపీడీవో లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, విస్తరణాధికారులు, సంబంధిత అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలను భాగస్వాములను చేసుకొని కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. మండల పరిషత్ అధికారులు, పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్య దర్శులను, ఇతర శాఖ అధికా రులను సమన్వయం చేసు కుంటూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమా వేశంలో డి.ఆర్.ఓ మధుసూదన రావు, వివిధ శాఖల జిల్లా అధికా రులు పాల్గొన్నారు. అలాగే ఈ నెల 26న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయా లని జిల్లా అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఏఎస్పి వెంకట రత్నం, డిఆర్ఓ మధుసూదన రావు, ఆర్డిఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయం కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో స్థానిక పాత బస్టాండ్ వద్ద శనివారము మధ్యాహ్నం 12:30గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎన్టీఆర్ సర్కిల్ నందు చెట్లను తొలగించాలి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్: కడప నగరంలోని ఎన్.టి.ఆర్ సర్కిల్ లో విగ్రహం కనిపించకుండా చెట్లు ఏపుగా పెరిగాయి మన సంక్రాంతి రోజు జనవరి 18 వ తారీఖున గౌ కీశేడానందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పలు కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా ఎన్టీఆర్ విగ్రహం కనిపించకుండా పెద్ద పెద్ద చెట్లు పెరిగినందువలన ఆ విగ్రహం సరిగా కనిపించడం లేదు కనుక ఆ చెట్లను పూర్తిగా తొలగించి ఆ విగ్రహం అందరికీ కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలని, టిడిపి నాయకులు కొండ సుబ్బయ్య మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు.

పేదోడి ప్రాణం.. ఖరీదెంత.!

రాజంపేటలో చాప కింద నీరులా..మెడికల్ మాఫియా..- ఆర్ఎంపీ, పీఎంపీలకు కార్పొరేట్ ఆసుపత్రుల ఆఫర్లు

కమీషన్ల కోసం సామాన్యులకు అనైతిక పద్ధతులు- ఆరోగ్యంతోపాటు, ఆర్థికంగా నష్టపోతున్న సామాన్యులు

కొరవడిన వైద్య, ఆరోగ్యశాఖ నిఘా

విశాలాంధ్ర -కడప రూరల్: వైద్యో నారాయణో హరి.. అనేది నానుడి. గ్రామీణ ప్రాంతాల్లో జ్వరం వచ్చినా చిన్నచిన్న జబ్బులు చేసినా స్థానిక ప్రైవేట్ వైద్యులే చికిత్స చేసి తక్కువ ఖర్చుతో ప్రాణాలను కాపాడేవారు. అందుకే వారిని ప్రజలు దేవుడితో సమానంగా భావించేవారు. కానీ రానురాను ఆ పరిస్థితి మారిపోతోంది. పల్లెలు మారుమూల గ్రామాలే కాకుండా పట్టణ ప్రాంతాల్లోని కొన్ని వీధులే లక్ష్యంగా చేసుకొని మెడికల్ మార్కెటింగ్ వ్యవస్థ మాఫియాలా మారిపోతోంది. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఆర్ఎంపీ, పీఎంపీలను లక్ష్యంగా చేసుకుని ఆఫర్లతో ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఈ ఆఫర్ల మైకంలో పడిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు అడ్డదారులు తొక్కుతూ అనైతిక వ్యవహారాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా సామాన్యులు ఆరోగ్యంతో పాటు డబ్బు కూడా నష్టపోతున్నారని పలువురు పెదవి విరుస్తున్నారు. ఒకప్పుడు ప్రధాన నగరాలు కేంద్రంగా ఉండే బడా కార్పొరేట్ ఆసుపత్రులు తమకంటూ ప్రత్యేకంగా మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునేది. వివిధ జబ్బులతో బాధ పడేవారిని తమ వద్దకు రిఫర్ చేయాలంటూ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులను కోరేది. అలా ఆసుపత్రుల మధ్య పోటీ పెరిగి చివరకు జిల్లా కేంద్రాల నుంచి గ్రామాల వరకు మెడికల్ మార్కెటింగ్ వ్యవస్థ విస్తరించింది. చిన్న, పెద్ద, కొత్త, పాత తేడా లేకుండా వ్యాధి గ్రస్తులను రిఫర్ చేసిన ఆర్ఎంపీ, పీఎంపీలకు ఆకర్షణీయమైన ఆఫర్లు, ప్యాకేజీలను ప్రైవేట్ ఆసుపత్రులు ప్రకటిస్తున్నాయి. ముఖ్యంగా కడప, తిరుపతి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులు బంపర్ ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ బంపర్ ఆఫర్లు, ప్యాకేజీలు అనేక రకాలుగా ఉంటున్నాయి. ఆర్ఎంపీ, పీఎంపీలు కొందరు పంపిన

వారు ఇన్ పేషంట్ గా చేరితే ఆ రోగికి చెల్లించే ఫీజులో 30 శాతం, వివిధ టెస్టులకు సంబంధించి వేసే బిల్లుల్లో 50 శాతం వరకు చెల్లిస్తు న్నట్లు సమాచారం. కొన్ని కొత్త ఆసుపత్రులు అయితే నిలదొక్కుకునేందుకు ఔట్పేషంట్ విభాగం లోనూ ఆఫర్లు అందిస్తున్నాయి. ఒక నిర్ణీత సమయం లో లక్ష్యానికి మించి రోగులను రిఫర్ చేసినట్లయితే విదేశా లకు టూర్లను కూడా ఆఫర్ చేస్తున్నారని సమాచారం.

అమలు కాని నిబంధనలు : నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స వరకే పరిమితం కావాలి. సర్టిఫైడ్ డాక్టర్ సూచించిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా సెలెన్ పెట్టడం, మందులు ఇవ్వడం, ఇంజెక్షన్ వేయడం వంటి సేవలు చేయవచ్చు. నేరుగా పరీక్షించడం, రోగ నిర్ధారణ చేయడం మందులు ఇవ్వడం చేయకూడదు. కానీ ఈ నిబంధన అమలు కావడం లేదు. అయితే ఇదే సమయంలో తక్షణ వైద్య సేవలు అందించే వారిగా ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రజల మనస్సును గెలిచుకుంటున్నారు. దీంతో ఆర్ఎంపీ, పీఎంపీలు తమ సామర్థ్యానికి మించి వైద్యసేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలకు చేటు తెస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఈ తరహా ఘటనలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి.

గుట్టుచప్పుడు కాకుండా సెటిల్మెంట్ : ఔషధాలకు పరిమితులు, ఉండే శరీర ప్రతి స్పందనలు తదితర అంశాలపై అవగాహన లేకుండానే ఆర్ఎంపీ, పీఎంపీలు వైద్యసేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భ విచ్ఛిత్తి మాత్రలు అందిస్తు న్నారు. దీంతో తీవ్ర రక్తస్రావం జరిగి అనేక మంది అనారోగ్యం భారిన పడుతుండగా, మరికొందరు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఇలాంటి ఘటనలు జిల్లాలో పలు గ్రామీణ ప్రాంతాల్లో వెలుగుచూస్తున్నా యి. ఏదైన అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు గ్రామ స్థాయిలో వాటిని సెటిల్మెంట్ చేస్తూ విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు.

అవసరం లేకున్నా.. కార్పొరేట్ కు రిఫర్.. : ప్రైవేట్ ఆసుపత్రుల మార్కెటింగ్ విభాగాలు అందిస్తున్న ఆఫర్ల మైకంలో ఉంటున్న ఆర్ఎంపీ, పీఎంపీలు నైతికంగా దిగజారిపోతున్నారనే ఆరో పణలు వస్తున్నాయి. వైద్యసేవల కోసం తమ వద్దకు వచ్చే వారిని అవసరం లేకున్నా ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఎక్కువ మొత్తంలో కమీషన్లు వచ్చేందుకు అవసరం లేకపోయి నా వివిధ పరీక్షలు, అధిక మందులు రాయాలంటూ ఆర్ఎంపీలు, పీఎంపీ లు ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోం ది.

తాము చెప్పినట్లు అధికంగా టెస్టులు మందులు రాయకపోతే మరో ఆసుపత్రికి రిఫర్ చేస్తామని శాసిం చే స్థాయికి ఆర్ఎంపీలు, పీఎంపీలు చేరుతున్నారని పలు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు సైతం చెబుతు న్నారు. అయితే ప్రభుత్వపరంగా ఆసుపత్రుల మార్కె టింగ్, రిఫర్ చేసే పద్ధతుల నివారణకు ఎటువంటి నిబంధ నలు లేవు. ఆసుపత్రులపై వైద్యఆరోగ్యశాఖ మరింత నిఘా పెట్టి మెడికల్ మాఫియాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

ఆర్టీసీలో అప్రెంటిషిప్‌కు

ఎంపికైన అభ్యర్థులు 22న హాజరు కావాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లాకు సంబంధించి ఏపీఎస్ఆర్టీసీలో ఈ సంవత్సరానికి అప్రెంటిషిప్‌కు ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 22వ తేదీన కర్నూలులోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ నందు హాజరుకావాలని ఐటీఐ అసిస్టెంట్ డైరెక్టర్ కె.రత్నంరాజు ఒక ప్రకటనలో తెలిపారు. డీజిల్ మెకానిక్‌కు సంబంధించి 40 మంది ఎంపికయ్యారని, మోటారు మెకానిక్‌కు 6 మంది, ఎలక్ట్రీషియన్లుగా 5 మంది, ఫిట్టర్లుగా ముగ్గురు, వెల్డర్లుగా ఒకరు, డ్రాఫ్ట్‌మెన్‌గా ఒకరు ఎంపికయ్యారన్నారు. అభ్యర్థులకు ఇప్పటికే సమాచారం ఇవ్వడం జరిగిందని అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. రిజర్వేషన్ల అమలు ఉంటుందని దానికి సంబంధించిన సర్టిఫికెట్లతో పాటు బ్యాంకు అకౌంట్, 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలు వెంట తీసుకురావాలని ఆయన తెలిపారు.

వాహనదారులు

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

విశాలాంధ్ర-గాలివీడు: ద్విచక్ర వాహదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ప్రమాదాల నుండి కాపాడుకోవాలని ఎస్సై రామకృష్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రం గుర్రాలమిట్ట వద్ద వాహనాలను తనిఖీ నిర్వహించి,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించకపోతే శిక్షార్హులు అతారని హెచ్చరించారు. ప్రస్తుతం నూతన చట్టాలు భారీగా జరిమానాలు ఉంటున్నాయని చెప్పారు. బైక్ రేసులు, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ చేయటం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం తదితర నేరాల నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. చట్టానికి అనుగుణంగా ప్రవర్తిస్తూ క్రమ శిక్షణతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయలకు ఘన నివాళులు

నివాళులర్పించిన బలిజ సంఘం నాయకులు

విశాలాంధ్ర - బద్వేలు : దేశభాషలందు తెలుగు లెస్స అంటూ జాతి వైభవాన్ని ప్రపంచ నలుమూల తెలియజేసిన విజయనగర సామ్రాజ్య వీరులు అఖండ మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల 554 వ జయంతి ఉత్సవాన్ని బలిజ కుటుంబ సభ్యులు ఘనంగా జరిపారు.. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య టిడిపి సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ కొంకుల రాంబాబు చిన్న తుమ్ము చైర్మన్ కొరపాటి సురేంద్ర చిన్ని సుబ్బారావు బిజెపి పట్టణ వైస్ ప్రెసిడెంట్ ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య గురుమూర్తి కొడిదెల శేఖర్ రాయల్ కొప్పల నరసింహులు బలిజ సంఘ ఉపాధ్యక్షులు వెంకటరమణ భాస్కాల శ్రీనివాసులు జనసేన నాయకులు పెద్ది సుధా తెలుగు యువత నాయకులు కొంకుల రవికుమార్ చిన్నయ్య సాంబయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు మొట్టమొదటిసారిగా మైదుకూరు నియోజకవర్గానికి రావడం శుభ సూచకం రేపటి దినం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని మైదుకూరులో నిర్వహించడం జరుగుతుంది.స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని మైదుకూరు నుండి ప్రారంభించడం జరుగుతుంది.స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమానికి మైదుకూరు మున్సిపాలిటీలోని ఐదు వార్డుల ప్రజలు పాల్గొనాలి కేఎస్సి కళ్యాణమండపంలో జరిగేఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనాలి,స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమానికి 1500 మందికి వార్డు మెంబర్లు ఇన్చార్జ్ ద్వారా పాల్గొనే వారికి పాసులు జారీ చేస్తాం అన్నారు.మైదుకూరు కు సీఎం చంద్రబాబు వరాలజల్లు కురిపించనున్నారు.మైదుకూరు పంచాయతీగా ఉండే మున్సిపాలిటీగా అయినందున అభివృద్ధి చేయాలని కోరాను అదేవిధంగా మైదుకూరు నియోజకవర్గ రైతుల కళ రాజోలు ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి కి ప్రజెంటేషన్ వివరిస్తాం అన్నారు.మైదుకూరు లో రోడ్లు డ్రైనేజీ నీరు కళాశాలలకు శాశ్వత భవనాలు ముఖ్యమంత్రి మంజూరు చేయాలని కోరుతాం ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు శాయశక్తుల కృషి చేయాలి తెలిపారు.

పార్టీ పటిష్టం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :వైసీపీ పార్టీ కొరకు ప్రతి ఒక్కరు సైనికుడిలా పనిచేయ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. శుక్రవారం నగరంలోని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నివాస కార్యాలయం నందు నూతన నగర అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ను సన్మానించిన మహిళలు నాయకురాలు జిల్లా అధ్యక్షురాలు టి పి సుబ్బమ్మ నగర యువజన విభాగం అధ్యక్షులు గుంటి నాగేంద్ర. ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ. వైసిపి పార్టీని బలోపితం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు పత్తి రాజేశ్వరి, మరియులు, నాయకులు రత్నకుమారి, తులసమ్మ, మల్లేశ్వరి, భాగ్యమ్మ, శివమ్మ, సావిత్రమ్మ, శ్రీదేవి, హైమావతి, యువజన విభాగం అధ్యక్షులు దేవి రెడ్డి ఆదిత్య, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, సౌత్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, జిల్లా సెక్రటరీ మునిశేఖర్ రెడ్డి,కార్పొరేటర్లు అజ్మతుల్లా ఖాన్, మధువర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

పశువైద్యశాల మౌలిక సదుపాయాలు కరువు

అక్కడ పని చేసే సిబ్బందికి టాయిలెట్ కూడా లేవు -కాంపౌండ్ గేట్ లేవు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర పరిధిలోని పశు వైద్యశాలకు కనీసం వసతులు కూడా లేకపోవడం అక్కడ పనిచేసే సిబ్బందికి వసతులు లేకపోవడం అక్కడ ఇద్దరు మహిళలు పని చేస్తూ మరో కొంత మంది పురుషులు కూడా సహాయం సంచాలకులు ఏడి 14 సచివాలయంలో పనిచేస్తే సిబ్బంది పెట్టుకోవాలన్న ఎక్కువ శాతం మహిళలు ఉండడంతో అక్కడ వసతులు లేకపోవడం మహిళల సిబ్బందివారి అవస్థలు అంతా వింత కాదని కనీసం ఈ ప్రాథమిక పశు వైద్యశాలకు మౌలిక సదుపాయాలు లేవన్నారు వాళ్ళు మండల ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన పత్రికలలో కథనాలు వచ్చిన స్పందించని అధికారులు ఈ ప్రాథమికంగా వైద్యశాలకు కాంపౌండ్ వాళ్ళు లేకపోవడం సరైన వసతులు లేకపోవడం సిబ్బంది అవస్థలు పడుతున్నారని ఎప్పటికైనా అధికారులు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టి పెట్టి ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని పలువురు ప్రజలు పశు సంవర్ధకశాఖ వైద్యశాల కోరుకుంటున్నారు.

మానవ తప్పిదం వల్లే ప్రమాదాలు: ఎంవిఐ

విశాలాంధ్ర-పులివెందుల: మానవ తప్పిదం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అన్నారు. 36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పుస్కరించుకుని స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవరుకు ఏకాగ్రత ఎంతో ముఖ్యమన్నారు. అలాగే ప్రశాంతమైన మనసుతో డ్రైవర్లందరూ విధులకు హాజరు కావాలన్నారు. ఓవర్‌టేక్ చేసే సమయంలో సమయస్ఫూర్తిని పాటించాలన్నారు. మలుపుల వద్ద అధిక వేగం కూడా ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. కంటి చూపు సరిగా లేకపోవడం కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం కూడా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి డ్రైవరు జాగ్రత్తలు, నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిఎమ్ రామకృష్ణ, ఎమ్ఎఫ్ శ్రీకాంత్, ఎస్‌టిఐ కుల్లాయప్ప, ఎస్‌డిఐ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో సాఫ్ట్ నైపుణ్యాలను పునర్నిర్వచించడంపై వర్క్‌షాప్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు ఇంగ్లీష్ మరియు విదేశీ భాషల విభాగం వారు అధ్యాపకులకు ప్రస్తుత కార్పొరేట్ దృశ్యాన్ని అనుసరించడంలో సాఫ్ట్ నైపుణ్యాలను పునర్నిర్వచించడం అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. అధ్యాపకులలో సాఫ్ట్ నైపుణ్యాలను, వారి ఆలోచనలు మరియు పరిశ్రమలలో మారుతున్న నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరు బ్రిలియో టెక్నాలజీస్ నుంచి రీతు శర్మ మరియు మెంటర్ మరియు కోచ్, యూనివర్సిటీ రిలేషన్స్, ప్రాక్టీస్ ప్రొఫెసర్ మరియు శాంభవి ఖరే, ఆపరేషనల్ ఎక్సలెన్స్ యూనివర్సిటీ రిలేషన్స్ లీడ్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు పాల్గొన్నారు. ముందుగా రీతు శర్మ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ప్రవర్తన, వ్యక్తుల మధ్య, కమ్యూనికేషన్, నాయకత్వం, సమస్య పరిష్కారం, నిర్వాహక మరియు వ్యక్తిత్వ లక్షణాలు ఎంతో ముఖ్యమని, ఇవి మానవుని వ్యవస్థీకృత మరియు ప్రవర్తన కలిగిన ప్రతిబింబాన్ని సూచించే నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. విద్యార్థుల రెసుమె మరియు గ్రూప్ డిస్కషన్ మరియు పరిశ్రమలలో జరుగుతున్న నూతన అంశాలను ముందుగా తెలుసుకొని విద్యార్థులను ప్రతి అధ్యాపకులు శిక్షణ అందించాలని అన్నారు. కార్యకమంలో విభాగాధిపతి డాక్టర్ సమీనా, అధ్యాపకులు మరియు ట్రైనింగ్ విభాగము వారు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలకు సపోర్ట్ చేయడం బాధాకరం: టిడిపి

విశాలాంధ్ర-వేంపల్లి: ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి వైసీపీ కార్యకర్తలకు సపోర్ట్ చేయడం బాధాకరమని మండల టిడిపి కన్వీనరు రామమునిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీ వాళ్లని దూరం పెట్టమన్నారన్నారు. కానీ ఇందుకు భిన్నంగా ఉమాదేవి వ్యవహరించడం బాధిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఓట్లల్లో బీటెక్ రవి ఆదేశాల మేరకు ఇంటిల్లిపాది కష్టపడి బూతులు ఏజెంట్ గా సపోర్ట్ చేస్తే మీరు మాకు ఇచ్చే ఫలితం ఇదా అని ప్రశ్నించారు. మీకోసం టిడిపి కార్యకర్తలు ఎంతో చేశారు. శుక్రవారం ఒక వైసీపీ నాయకుడు రోజా పక్కన నిలబడి మరి ఫోటో దిగి ఉంటే అతనికి మీరు ఏ పార్టీ అని గమనించకుండా మీ మనిషి అని సానుభూతి చూపించి ఎగ్జామ్ కి సపోర్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. టిడిపికి నమ్ముకున్న కార్యకర్తలు టిడిపి తోనే ఉంటారుగాని మధ్యలో వచ్చిన వైసీపీ నాయకుల్ని తీసుకొని మా పార్టీ మనసులని ఏ రోజు అన్నారు. మా కుటుంబంలో చదువుకున్న వారు 24 మంది ఉన్నారు 24 మంది ఓట్లు రామగోపాల్‌రెడ్డికే మీకే వేశామని, ఏ రోజు కానీ మీరు వేంపల్లికి తిరిగి చూడలేదన్నారు. మైనారిటీ కన్వీనర్ బీసీ కన్వీనర్లు ఉన్నారు ఇలా చాలామంది వేంపల్లిలో మీకోసం కష్టపడిన వారిని ఏ రోజు మీరు గుర్తించలేదన్నారు. ఇప్పుడు మీ పక్కన వైసిపి కార్యకర్తలను వైసీపీ నాయకులకి ఉమాదేవి అతను మీ వెనకాల ఎప్పుడు సపోర్ట్ చేసే ఎలక్షన్లలో తిరిగినారు మీ కన్నా గుర్తుందా అన్నారు. మేము వేంపల్లికి మీరు ఇంటింటికి ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు మీ వెనకాల మేము తిరుగుతున్నప్పుడు అతను వైసిపి నాయకులతో తిరుగుతున్నాడు అది మాకు బాగా గుర్తుంది అన్నారు. మాకు అయితే అతనికి ఎప్పుడు ఎక్కడ మేము చూడలేదు సపోర్ట్ ఇస్తూ పార్టీ మీద బురద చల్లుతున్నది ఉమాదేవినే అన్నారు. కానీ వైసీపీ వారిని వెనుకేసుకురావడం విచిత్రంగా ఉందన్నారు.

టిడిపి కార్యకర్తపై దాడిచేయడం అప్రజాస్వామికం

విశాలాంధ్ర-కడప రూరల్: రేషన్ డీలర్ల దుకాణం కోసం పరీక్ష రాసేందుకు వేంపల్లి నుంచి వచ్చిన ప్రకాష్‌ను అభ్యర్థిపై స్వపక్షనేతలు దాడికి దిగడం అప్రజాస్వామిక చర్య అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి వెల్లడించారు. పులివెందుల పట్టణంలో స్వగృహంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత అర్హత కలిగిన ఎవరైనా పరీక్ష రాసే హక్కు ఉంటుందన్నారు. కానీ వేంపల్లెలో ఓ రేషన్ దుకాణానికి సంబంధించి పరీక్ష రాసేందుకు వచ్చిన ప్రకాష్‌నుకిడ్నాప్ చేసినట్లు తనకు సమాచారం వచ్చిందన్నారు. అయితే కిడ్నాప్ అయ్యాడా లేదా అన్న విషయాలపై తాను ఆలోచించానని తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు ప్రకాష్‌పై దాడిచేసినట్లు తెలియడంతోనే తాను పరీక్షా కేంద్రం వద్ద నిరసనకు దిగానన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూడా ఇలాగే దౌర్జన్యాలు చేయడంతో రాష్ట్ర ప్రజలు 11సీట్లకే ఆ పార్టీని పరిమితం చేశారన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులపై దాడి చేయడం, హింసించడం సమంజసమా అని ప్రశ్నించారు. కానీ ప్రజలు మెచ్చే విధంగా పాలన చేయాలన్నారు. రేపు డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అర్హత కలిగిన వారందరూ పరీక్ష రాస్తారన్నారు. వారికి ఉద్యోగాలు వస్తాయని దాడులు చేయడం సమంజసం కాదన్నారు. టిడిపి కార్యకర్తకు అన్యాయం జరిగితే వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని ఉమాదేవి వెల్లడించారు.

షీ సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ వీక్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర- కడప రూరల్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం అన్నమయ్య జిల్లా వారి ఆదేశాలతో పీలేరు. షీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూత్ ఫర్ పీస్ డే కార్యక్రమం ఈరోజు పీలేరు లోని తిరుపతి రోడ్డు కోటపల్లి సర్కిల్లో ఉన్న షీ దివ్య యోగ విద్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్.లక్ష్మి మరియు షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువతకు ప్రశాంతతను చేకూర్చే విధంగా యోగా ఏ విధంగా సహాయ పడుతుందో తెలియజేసి వారితో యోగాలోని ఆసన, ప్రాణాయామ,ధ్యానాల పై అవగాహన కలిగించడం ద్వారా ఈరోజు కార్యక్రమం ముందుకు తీసుకువెళ్లామని చెప్పడం జరిగింది అలాగే ఈరోజు యువత అనేక చెడు మార్గాలలో ప్రయాణించకుండా ఉండడానికి యోగ ఏ విధంగా సహకరిస్తుందో తెలియజేసి వారిని మంచి మార్గంలో నడిపించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా వారు ఎంచుకున్న రంగాలలో యోగా చేయడం ద్వారా ఉన్నత స్థాయికి వెళ్లే విధంగా సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని యువత అన్ని రంగాల్లో ముందుండే విధంగా తెలియజేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి యువత అందరికీ ఆహ్వానం పలుకుతున్నామని తెలియజేశారు.

రేషన్ డీలర్ల పరీక్షా కేంద్రం వద్ద ఉద్రిక్తత

టిడిపి కార్యకర్తపై స్వపక్షనేత దాడి

ధర్నాకు దిగిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి

విశాలాంధ్ర-కడప రూరల్: పులివెందుల పట్టణంలోని రేషన్ డీలర్ల దుకాణల ఏర్పాటుకు పరీక్షా కేంద్రం వద్ద శుక్రవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. టిడిపి కార్యకర్త తమ్మిశెట్టి ప్రకాష్ పై స్వపక్షనేతలు దాడికి దిగడంతో ఈ పరిస్థితి నెలకొంది. టిడిపి కార్యకర్తపై దాడి చేయడం అన్యాయమంటూ ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి పరీక్షా కేంద్రం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే.. పట్టణ పరిధిలో రేషన్ డీలర్ల నియామకం కోసం స్థానిక అహోబిలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్ష ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కోసం వేంపల్లికి చెందిన ప్రకాష్ హాజరయ్యారు. అయితే ప్రకాష్‌ను పరీక్షా కేంద్రంలోకి వెళ్లనీయకుండా వేంపల్లి టిడిపి మండల కన్వీనరు మునిరెడ్డి వర్గీయులు దాడిచేశారు. ఈ విషయం తెలుసుకున్న ఉమాదేవి పాఠశాల వద్దకు వచ్చి దాడి సంఘటనపై ఆరా తీశారు. ఇది అన్యాయమంటూ ఆమె గేటు బయట నిరసనకు దిగారు. అనంతరం ప్రకాష్‌ను పరీక్షా కేంద్రంలోకి అధికారులు అనుమతించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

వంకలు వాగులు ఆక్రమిస్తే చర్యలు: తాహసిల్దార్

విశాలాంధ్ర-రామసముద్రం : వంకలు వాగులు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రామసముద్రం తహసిల్దార్ నిర్మలాదేవి అక్రమార్కులకు హెచ్చరించారు. మండలం లోని కాప్పల్లి పంచాయతీ అజ్జమ రెడ్డిపల్లి వద్ద వంకలో వ్యవసాయ బోరు వేశారు అని ఫిర్యాదు రావడంతో పై విధంగా స్పందించారు మండలంలో ప్రభుత్వ భూములు పశుమేత బీడులు కాలువ పరం బోకులలో బోర్లు వేసిన వాల్టా చట్ట ప్రకారం సంబంధిత బోర్లను సీజ్ చేసి ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తామన్నారు. వీఆర్వోలు వీఆర్ఏలు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి అక్రమాలపై దృష్టి సారించాలన్నారు.

In the Court of the Honourable Principal Dist. Judge, Kadapa.

M.V.O.P. No. 362/24

Kommaneni Vijaya & 3 others -Petitioners.

Vs

Ambati Amarendra Reddy, S/o. Venkata Reddy, Age about 41 years, Owner cum driver of J.C.B. bearing No,. A.P. 39-JH 5733, R/o. D.No. 83-73-1, Putlampalli (Vil), Chinnachok (Po), Kadapa City and District. -Respondent No. 1

NOTICE

ఇందు మూలముగా తెలియజేయడమేమనగా మొదటి వాదియొక్క భర్త జెసిబి యాక్సిడెంటులో చనిపోయినందులకు గాను వాదులు పై ప్రతివాదిపైన దాఖలు చేసిన పిటిషను వాయిదా 10.02.2025వ తేదీన వున్నది. కావున పై ప్రతివాది 10.02.2025వ తేదీన ఉదయం 10.30. గంటలకు వకీలు ద్వారాగాని, లేక ఖుద్దున గాని పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు,

యం. రామాంజనేయ రెడ్డి

M.A., B.L.,

అడ్వకేట్, కడప.

ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అవివేకం

సాక్ష్యాధారాలతో నిరూపించేందుకు తాను సిద్ధమే

టిడిపి నేత పార్థసారధిరెడ్డికి వైసీపీ నేత వేల్పుల రాము సవాల్

విశాలాంధ్ర-కడప రూరల్: ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అవివేకమని, తాను సాక్ష్యాధారాలతో నిరూపించేందుకు సిద్ధమంటూ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డికి వైసీపీ సీనియర్ నేత వేల్పుల రాము సవాల్ విసిరారు. తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం పులివెందుల పట్టణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మైనింగ్ విషయంలో గురువారం తనపై వచ్చిన అసత్య ఆరోపణలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మీడియా ముందు తనపై చేసిన ఆరోపణలకు తాను సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తాను టిఫిన్ కంపెనీకి ఏజెంటును తాను టిఫిన్ కంపెనీకి ఏజెంటును కాదని పార్థసారధిరెడ్డి మీడియా ముందుకు వ్యాఖ్యలు చేశారన్నారు. 2015లో యర్రగుంట్ల ఏడీఎమ్‌జీ అధికారుల నుంచి ఏజెంటుగా నిమమించిన ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయన్నారు. ఆ తర్వాత ఆ కంపెనీ ఎన్‌సిఎల్‌టికి వెళ్లిందన్నారు.కానీ ఎన్‌సిఎల్‌టికి ఒక లాయరుగా అర్థం తెలియకపోవడం శోచనీయమన్నారు. ఏదైనా ప్రైవేటు కంపెనీ అప్పులపాలైనప్పుడు అప్పుల జాబితానంతా ఎన్‌సిఎల్‌టి (నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్) కి సమర్పిస్తారు. 2019లో వాసుదేవన్ తనకు కేర్‌టేకర్ ఇచ్చారన్నారు. కోర్టు ఉత్తర్వులను చూసే బాధ్యత తనకు అప్పగించారన్నారు. ఎంబిసీ గ్రూపు గురించి ప్రస్తావించారన్నారు. బెంగళూరు ఎంబిసీ గ్రూపు గురించి ప్రస్తావించారన్నారు. ఎంబిసీ అంటే కూడా తెలికపోవడంతో తాము పార్థసారధిరెడ్డికి ఎర్రిపుష్పం అను పేరును నామకరణం చేశామన్నారు. వేలకోట్ల టన్నోవర్ కంపెనీ అని, అందులో ఒక డైరెక్టరు ధర్మవిజయలింగం తనను కేర్‌టేకర్‌గా తీసుకున్నారన్నారు. టిఫిన్ కంపెనీని ఆయన కాపాడినట్లు అంతా తనవల్ల మేలు జరిగిందంటూ మీడియాకు ప్రకటన ఇచ్చారన్నారు. 2015లో టిఫిన్ కంపెనీతో తనకు పరిచయమైనప్పుడు పార్థసారధిరెడ్డి వంటి దుష్టులు ఈ ప్రపంచంలో ఎక్కాడా ఉండరంటూ తనతో చెప్పారన్నారు. అంటూ కంపెనీ లూటీ చేసి నట్లు బోల్టులు అమ్ముకుని అన్యాయం చేశారన్నారు. ఇప్పటికీ టిఫిన్ కంపెనీ ప్రతినిధి భార్యాపిల్లలు ఉన్నారన్నారు. వారిని అడిగితే పార్థసారధిరెడ్డి దుష్ట చరిత్ర తెలుస్తుందన్నారు. పార్థసారధిరెడ్డి దురాగతాల వల్లనే అప్పట్లో ఏజెంట్లను మార్పుచేశారన్నారు. కాగా ఒకరు రూ.30కోట్లు మరో రూ.50లక్షలు తనకు ఇచ్చినట్లు చేసిన ఆరోలు పచ్చి అపద్ధమన్నారు. వేల్పుల పరిధిలోని సుకూర్‌బాషా, విశ్వంశెట్టి అను ఇరువురు మైనింగ్ చేస్తున్నారన్నారు. వీరు ఇప్పటికే బతికే ఉన్నారని, తాను మోసం చేసినట్లు నిరూపిస్తే తాను ఉరిశిక్షకైనా సిద్ధమేనన్నారు. కాకపోతే గ్రామానికి దగ్గరలో బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు దెబ్బతింటాయని మాత్రం వారితో చెప్పానన్నారు. అశోకప్పకు చెందిన మైన్‌ను అక్రమ తవ్వకాలు జరిగినట్లు ఆరోపించారన్నారు. కానీ తాను ప్రభుత్వ నిబంధనల మేరకే తాను మైనింగ్ చేశానని తెలిపారు. ఈ విషయంలో తాను ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా పేర్ల పార్థసారధిరెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటుకై ఉద్యమిస్తాం

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు దాటినా స్కీం వర్కర్స్ హామీలు అమలు కాలేదు
ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు కోసం ఏఐటీయూసీ శ్రేణులు ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. శుక్రవారం మదనపల్లి స్థానిక సంతగేటులోని ఏఐటీయూసీ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం. యూనియన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సాంబశివ మాట్లాడుతూ జిల్లాల విభజన తరువాత అర కొర ఉన్న పరిశ్రమలు తిరుపతి జిల్లాలో ఉండిపోయాయని, అన్నమయ్య జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో జిల్లా మంత్రి, ఇంఛార్జి మంత్రి వైఫల్యం చెందారని కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు దాటినా నేటికీ జిల్లాలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదని, పరిశ్రమలు ఏర్పాటు కోసం ఏఐటీయూసీ శ్రేణులు జిల్లా వ్యాపితంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని కోరారు.గత ప్రభుత్వంలో అంగన్వాడీ, ఆశా, మున్సిపల్ వర్కర్స్ చేపట్టిన ఆందోళనల సందర్భంగా నేటి కూటమి నాయకులు ఇచ్చిన హామీల ప్రకారం సమ్మె కాలపు హామీలు అమలు జరపడంలో కూటమి నేతలు వైఫల్యం చెందారని ఆరోపించారు.జిల్లాలో ప్రజల మల మూత్రాలను శుభ్రం చేస్తూ, ప్రజలకు అంటురోగాలు ప్రభల కుండా పారిశుద్ధ్య పనులు చేస్తున్న మున్సిపల్ వర్కర్స్ కు ఇంటి స్థలాలు ఇవ్వాలని, మున్సిపల్, కార్పొరేషన్ లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కాంట్రాక్టు, డైలీ, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేసి,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ, ఆశా, మిడ్డేమీల్స్ ప్రభుత్వ పాఠశాలల ఆయాలకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, చిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లి మున్సిపాలిటీ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ కుమార్, నాగరాజు,గౌరవ సలహాదారులు మస్తాన్, పృథ్వి రాజ్, నాగరాజు, ఓబులేసు,మధు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక నిర్మూలనే ధ్యేయం : జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ

విశాలాంధ్ర- కడప రూరల్: పాన్ ఇండియా రెస్క్యూ మరియు రిహాబిలిటేషన్ క్యాంపెయిన్ ప్రోగ్రాం అగైనెస్ట్ చైల్డ్ లేబర్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ పాన్ ఇండియా బాల కార్యక్రమం కార్మిక (రెస్క్యూ రిహాబిలిటేషన్) నిర్మూలన మరియు పునరావాస కార్యక్రమం శుక్రవారం అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం నందు లేబర్ డిపార్ట్మెంట్ లేబర్ ఆఫీసర్ కెఆర్ ఆనందబాబు పీలేరు పోలీస్ పోలీస్ మరియు విద్యా, వైద్య, శిశు సంక్షేమ మరియు న్యాయ శాఖల సమన్వయంతో స్థానిక గ్రేట్ విజన్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వారి సౌజన్యంతో పీలేరు పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో బాల కార్మిక నిర్మూలన మరియు బాల కార్మిక చట్టం అవగాహన గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ కె.ఆర్ ఆనందబాబు మాట్లాడుతూ బాల కార్మికులను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని అలా ప్రోత్సహించినవారు జైలుశిక్ష మరియు జరిమానాలతో శిక్షింపబడతారని అన్నారు. మండల విద్యాశాఖ అధికార ధ్యయం మాట్లాడుతూ పీలేరు మండల పరిసర ప్రాంతాల్లో బడి బయట పిల్లలు శాతం తగ్గిందని ప్రతి ఒక్కరిని బడిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఇంకా ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే అందరినీ బడిలో ఉండేలా చేస్తామని అన్నారు. స్థానిక శిశు సంక్షేమ శాఖ మరియు గేట్ విజన్ సొసైటీ లు మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి బిడ్డ బడిలోనే ఉండాలని ప్రతి బిడ్డకు సరైన పోషకాహారం అందించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్థానికులు కాకుండా వలస వచ్చిన వారు ఎవరైనా ఉంటే పునరావాసం తో పాటు విద్య వైద్యం మరియు సకల సౌకర్యాలు మా సంస్థ ద్వారా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్‌తో పాటు అన్ని శాఖల సమన్వయకర్తలు, మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 302 ద్వారా పదోన్నతులు చేపట్టాలి

విశాలాంధ్ర- కడప రూరల్: జీవో నెంబర్ 302 ద్వారా పదోన్నతులు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలని డి.పి.సి.జి.ఎల్.ఏ రాష్ట్ర (డి.పి.సి.జి.ఎల్.ఏ) అధ్యక్షులు డాక్టర్ గురవయ్య, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దేవరకొండ మురళీధర్ లు కోరారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతూ ముఖ్యమంత్రి స్పందించాలి రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయుటకు మన విజనరీ ముఖ్యమంత్రివర్యులునారా చంద్రబాబునాయుడు 1998లో ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేయు అర్హత గల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇచ్చి జూనియర్ లెక్చరర్స్ గా నియమించారు .అప్పటినుండి ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తూ రెగ్యులరైజ్ అయి ప్రొబేషన్ డిక్లేర్ చేయబడి అధ్యాపకులు జీవో నెంబర్ 302 ద్వారా ఉమ్మడి సీనియారిటీ ప్రాతిపదికన ప్రిన్సిపాల్ గాను ,డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగాను ప్రమోషన్ పొందుతూ ఉన్నారు. 2005, 2008, 2011 ,2013, 2018 సంవత్సరాలలో ఈ విధంగా ప్రమోషన్ పొందిన అధ్యాపకులు ప్రిన్సిపాల్ గాను, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారులుగాను, జిల్లా వృత్తి విద్యా అధికారులుగాను, రీజనల్ జాయిన్ డైరెక్టర్లుగాను, బోర్డులో వివిధ పదవులలో పనిచేస్తున్నారు. కొంతమంది ఆ పదవులలో పదవి విరమణ కూడా చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో 2019 నుండి 2024 వరకు ఒక్క ప్రమోషన్ కూడా ఇవ్వలేదు .కానీ హడావుడిగా ఎలక్షన్ కోడ్ వచ్చిన ముందు రోజు అనగా మార్చి 15న డిపిసి అధ్యాపకులను పక్కనపెట్టి సర్వీస్ రూల్స్ తుంగలో తొక్కి, 302 జీవోను అతిక్రమించి ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా ,సీనియారిటీ లిస్టును బయట పెట్టకుండా, అభ్యర్థుల సర్వీస్ వెరిఫికేషన్ చేయకుండా ,అనర్హులైన వారికి మరియు డైరెక్ట్ రిక్రూట్మెంట్ వారికి 197 మందికి మార్చ్ 15 న అడ్డదారిలో ప్రమోషన్ ఇచ్చారు. జీవో నెంబర్ 302 కు సంబంధించి సీనియార్టీ లిస్టుపై ఎటువంటి కేసులు లేకున్నా నిర్లక్ష్యం చేసి ఒకే వర్గానికి ప్రమోషన్లు కట్టిపెట్టారు . ఎలక్షన్ కోడ్ రావడంతో ప్రమోషన్లు కోర్టులో కొట్టివేసిన లెక్క చేయక ప్రమోషన్ ప్రక్రియను కొనసాగించారు. ప్రమోషన్ ప్యానెల్ ఇయర్ 31ఆగస్టు న ముగిసినప్పటికీ డిసెంబర్ నెల లో 38 మంది జూనియర్స్ కు ప్రిన్సిపాల్ గా పదోన్నతి కల్పించారు.నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పెద్దలకు, నాయకులకు ,అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా, న్యాయం చేయమని కోరినా అధికారులు లెక్కచేయక ప్రమోషన్ ప్రక్రియను కొనసాగిస్తూనే ఉన్నారు .25 ఏళ్ల సర్వీస్ కలిగి ,పదవీ విరమణకు దగ్గరగా ఉన్న అధ్యాపకుల ఆందోళనను గుర్తించక తీవ్ర వ్యాకులతకు గురి చేయుచున్నారు .ఈ అన్యాయాన్ని సరిదిద్ది ,అక్రమ ప్రమోషన్లను రద్దుచేసి మాకు న్యాయం చేయాలని శాంతియుతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి డిపిసి జిజేఎల్ఏ అధ్యాపక బృందం మౌన సత్యాగ్రహ దీక్ష చేపడుతుంది . కేవలం ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి సత్వరం డిపిసి అధ్యాపకులకు న్యాయం జరుగుటకు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుటకు విజయవాడ లో ఇంటర్మీడియట్ కమీషనర్ కార్యాలయం ఎదుట 22 న డీపీసీ అధ్యాపకులు ఒకరోజు సత్యాగ్రహ మౌన దీక్ష చేపట్టడం జరుగుతుంది న్యాయాన్ని అర్థిస్తూ అన్ని వర్గాల మద్దతు కోరుతోంది అని డి.పి.సి.జి.ఎల్.ఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గురవయ్య, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దేవరకొండ మురళీధర్ పేర్కొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌ను విజయవంతం చేయండి కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ పరిధి నందు శనివారం నిర్వహించనున్న "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశం లో పట్టణ పారిశుద్ధ్య సెక్రటరీలు మెప్మా ఆర్పీలు సి.ఓలు పాల్గొన్నారు. పట్టణం నందు చెత్త పేరుకుపోయిన ప్రదేశాన్ని శుభ్రం చేయడం, కాలువలలో పూడిక తీయడం, మానవ హారం, గ్యాంగ్ స్వీపింగ్ ప్రతిజ్ఞ మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల నరసింహులు, సి.ఓలు లావణ్య, ప్రజ్యోత్, మెప్మా ఆర్పీలు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి నిధులు ఇవ్వండి

సీఎంను కోరిన టీడీపీ జిల్లా అధ్యక్షులు వాసు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విజయవాడలోని సచివాలయంలో కలిసి కడప నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిధులు విడుదల చేసి సహకరించాలని కోరిన తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి. కడప నియోజకవర్గంలో నీ ప్రజా సమస్యలు దృష్టిలో ఉంచుకొని ప్రజా దర్బార్ కు వచ్చిన వినతుల ను పరిగణలోకి తీసుకొని కడప నగరంలో చేపట్టవలసిన అభివృద్ధి కొరకు కావలసిన నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి కి తీసుకెళ్లాలని తెలిపారు . అభివృద్ధి కార్యక్రమాలు, విడు దల చేయవలసిన నిధుల గురించి చర్చించి, నియోజక వర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించవలసిందిగా కోరడమై నది. సానుకూలంగా స్పందించిన సీఎం త్వరలోనే నిధులు విడుదల చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.

ఎడమ కాల్వకు 280 క్యూసెక్కుల నీరు విడుదల

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని పంట పొలాలకు బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లు అంతర్భాగమైన ఎడమ కాల్వకు నీరు విడుదలను మైదుకూరు శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రాంత రైతులకు పంట సాగుకు నీరును అందించారు రైతులు పంట పొలాలు ఎండిపోతున్నాయని మైదుకూరు ఎమ్మెల్యేకు దృష్టికి తీసుకెళ్లడంతో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగంగ జిల్లా అధికారులకు అనుమతి కల్పించి ప్రాంతంలో ఉన్న రైతులకు పంట పొలాలకు నీరు ఇచ్చే విధంగా అనుమతి ఇవ్వడంతో బ్రహ్మ సాగర్ ఎడమ కాల్వకు,280 క్యూసెక్కుల నీరును గేట్లు ఎత్తి విడుదల చేశారు మొక్కజొన్న, ఇతర పంటలకు నీటిని విడుదల రైతులు ఉపయోగించుకునే విధంగా నీటిని విడుదల చేశారు తెలుగు గంగ ఏ ఈ నాగేశ్వరరావు తెలిపారు.

ఐటీఐ కళాశాల... వసతుల్లేక విలవిల

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మల మడుగులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో కనీస వసతుల్లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతే ఏడాది జనవరిలో కళాశాల అభివృద్ధికి సాంకేతిక విద్యా శాఖ రూ.1.78 కోట్లు మంజూరు చేసింది. 60 శాతం పనులు జరిగాయి. ఈ పనుల్లో నాణ్యత లోపించిందనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కొన్ని తరగతి గదుల వద్ద నెర్రెలు ఏర్పడగా మరికొన్ని చోట్ల పెచ్చులు ఊడిపడుతున్నాయి. 168 మంది విద్యార్థులు చదువుకుంటున్న ఇక్కడ ఒక్క మరుగుదొడ్డి కూడా లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ప్రొద్దుటూరు రోడ్డులో సుమారు 13 ఎకరాల్లో ప్రభుత్వ ఐటీఐ కోసం కొత్త భవనాలు నిర్మించారు. భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో మరమ్మతుల కోసం రూ.1.78 కోట్లు కేటాయించారు. ఐటీఐ సముదాయంలో ఒక వైపు తరగతి గదులు ఉన్న చోట పనులు జరిగాయి. ల్యాబ్, సిబ్బంది, ప్రిన్సిపల్ గది ఉన్నచోట పనులు ఇంకా ప్రారంభం కాలేదు. నిధులు పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయాయి. జరిగిన పనుల్లో సైతం నాణ్యత లోపించిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరుగుదొడ్లు లేకపోవ డంతో కాలకృత్యాలు తీర్చుకునేందుకు అవస్థలు పడుతున్నామని వాపోయారు. ఐటీఐ భవన సముదాయంలో మూడు వర్క్ షాపులు, ఐదు తరగతి గదులు, ఆఫీసు గదులు న్నాయి. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్మెన్ సివిల్, మోటారు మెకానిక్, వెల్డర్, డీజిల్ మెకానిక్ వంటి కోర్సులున్నాయి. మొదటి సంవత్సరంలో 96, ద్వితీయ సంవత్సరంలో 72 మంది చదువుకుంటుండగా అయిదుగురు అధ్యాప కులు ఉన్నారు. అంతర్గత రహదారులు, మైదానం అభివృద్ధి, విద్యుత్తు పనులు, మరుగుదొడ్ల ఏర్పాటు తదితర పనులు జరగాల్సి ఉంది.

కొద్ది రోజుల కిందటే పనులు ప్రారంభించారు:

ఐటీఐలో ఇంకా 40 శాతం పనులు పూర్తికావాల్సి ఉంది. దీంతో వర్క్ షాపు వినియోగించుకోలేక పోతున్నాం. కొద్ది రోజుల కిందటే పనులు పునఃప్రారంభమయ్యాయి. పనులు జరిగిన చోట పెచ్చులు ఊడుతుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వాటిని కూడా బాగు చేయిస్తామని తెలిపారు.

నవరూప్ కుమార్, ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, జమ్మలమడుగు

పాఠశాలల పునర్నిర్మాణంలో సమస్యలు రానివ్వొద్దు

పాఠశాల విద్య ఆర్‌జెడిని కోరిన ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో 117 జీవో రద్దు తదనంతరం క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు మరియు మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఎంపిక ద్వారా పాఠశాలల పునర్నిర్మాణ ప్రక్రియలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అందరికీ ఆమోదయోగ్యమైన విధానంలో ఈ ప్రక్రియ ముగిసేలా చూడాలని పాఠశాల విద్య ప్రాంతీయ సంచాలకులు శామ్యూల్‌కి ఎస్టీయు ఏపీ కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది.కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ అయినా 117 జీ.వో రద్దు చేస్తూ మూడు నాలుగు ఐదు తరగతులను ప్రాథమిక పాఠశాలలకు వెనక్కి తెస్తూ ప్రతి గ్రామపంచాయతీలో ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్దేశాన్ని ఎస్టీయు సంఘం గా ఆహ్వానిస్తున్నామని అయితే ఒక్క పాఠశాల కూడా మూతపడకుండా ఈ పాఠశాలల పునర్ నిర్మాణ ప్రక్రియ పూర్తిచేయాలని ఎస్టీయు నాయకులు కోరారు. అలాగే ఉన్నత పాఠశాలలో మాథ్స్ మరియు ఇంగ్లీష్ సబ్జెక్ట్ టీచర్ల మిగులు ఏర్పడే పరిస్థితులను ఏ విధంగా అధిగమించుతున్నారో ఉపాధ్యాయ సంఘాలకు స్పష్టతను ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్టీయు నాయకులు ఆడ్ జెడి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అర్ జె.డి.శామ్యూల్ స్పందిస్తూ త్వరలో సంఘాలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని విషయాల పైన కూలంకషంగా చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ బాబు బాలగంగి రెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష, సంగమేశ్వర్ రెడ్డి జిల్లా నాయకులు చెన్నకేశవరెడ్డి ప్రతాప రెడ్డి, మస్తాన్ బాబు, చంద్రమోహన్ రెడ్డి, తులసీదర్, ధర్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

19న మానవతా అధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- సుండుపల్లె: మండల ప్రాథమిక పాఠశాలలో రేపు ఆదివారం ఉదయం 9:00 గంటలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సుండుపల్లె శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భముగా మెగా వైద్యశిబిరము ఏర్పాటు మండల సంస్థ చైర్మన్ మిన్నంరెడ్డి గంగిరెడ్డి తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు,ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్లు ఆర్. శ్రీధర్ రెడ్డి, సత్యసాయి లేజర్ ఇంప్లాంట్స్ దంతవైద్యశాల, కడప,కె. వినూత్న ప్రసాద్ రెడ్డి ఈ శిబిరమునకు విచ్చేయు అందరికి అవసరమగు మందులు ఉచితముగా ఇవ్వబడును.ఈ సదవకాశమును అందరూ వినియోగించుకోగలరని కోరారు. వివరములకు సంప్రదించండి: చైర్మెన్ యం.గంగిరెడ్డి: 7702813477, ఆర్థిక కార్యదర్శి కే.నరశింహులు, 9441432500, అధ్యక్షులు: యస్. మహబూబ్ బాషా, 9440381754 సంప్రదించాలన్నారు.

ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మనోజ్ రామ్నాథ్ హెగ్డే

విశాలాంధ్ర -కడపరూరల్: అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా రాజంపేట సబ్ డివిజన్ లోని పోలీసు అధికారులు రామ్నాథ్ హెగ్డే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ... శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని,ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలపై నేరుగా తనకు సమాచారం ఇవ్వాలని, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిత్యం అందుబాటులో ఉంటానని, ప్రజలు వారి సమస్యలను నేరుగా ఆయన కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. పోలీసులంటే ప్రజలకు నమ్మకం కలిగించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామన్నారు.

క్రికెట్ ట్రోఫీ కైవాసం నరసన్నపల్లె టీం

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని సంక్రాంతి సందర్భంగా 9వ తేదీ ప్రారంభమై 20 టీములు పాల్గొనగా శుక్రవారం 17 తేది ముగిశాయి నరసన్న పల్లె వీఆర్ 11 టీంకు మొదటి బహుమతిగా ట్రోఫీని 20000 నగదును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి చేతుల మీదుగా అలాగే కొత్తూరు గ్రామానికి చెందిన తెదేపాసీనియర్ నాయకులు సూర్యనారాయణ చేతులు మీదుగా అందజేశారు. రెండవ బహుమతి నరసన్న పల్లె 11 టీం కు మండల తెలుగుదేశం నాయకులు శ్రీ యపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీని 10000 నగదును అందజేశారు. మూడవ బహుమతి గంగిరెడ్డి పల్లె టీం కు 5000 రూపాయలను నగదును ట్రోఫీని తెలుగుదేశం నాయకులు సాంబశివరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఇంకా కొద్ది మందికి గోల్డ్ మెడల్ బహుమతులు కూడా అందజేశారు. ఈ టోర్నమెంటు కార్యనివాకులు తిప్పన సురేష్ నాయుడు ఆయన సోదరుడు జ్ఞాపకార్థం తిప్పన నరేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.